



19 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 27 డిసెంబర్ 2025


### నక్కవాగులో కృత్రిమ

# ఇసుక ఫిల్టర్ల మాఫియా



⇨రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. రాజకీయ అండతో కొనసాగుతున్న అక్రమ దందా

**కంది మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని ఎడదనూర్, బ్యాతోల్ గ్రామాల శివారు ప్రాంతాల్లోని నక్కవాగు పరిసరాల్లో అక్రమ క ృత్రిమ ఇసుక ఫిల్టర్లు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా ఈ అక్రమ దందా సాగుతుండగా, రోజుకు లక్షల రూపాయల ఆదాయం అక్రమంగా సంపాదిస్తున్నారని స్థానికుల నుంచి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నక్కవాగు పరిసర ప్రాంతాల్లో భారీగా తవ్వకాలు జరగడంతో

మిగతా 2 లో..

# గ్రామ పాలనలో కోల్డ్‌వార్

2 లో..

### కేసిఆర్ మీ అర్థరహిత విమర్శలను

# ప్రజలు క్షమించరు

- ⇨ గజ్వేల్ కార్యకర్తల కృషితో ఫాంహౌజ్ కే కేసీఆర్ పరిమితం
- ⇨కెసిఆర్ వ్యంగ్య విమర్శలకు హద్దు అదుపు లేకుండా పోతోంది
- ⇨ సీఎం రేవంత్ రెడ్డి పాలనకు రాష్ట్రంలో చక్కటి స్పందన
- ⇨ కాంగ్రెస్ ప్రజా రంజక పాలనతో పేదలు సంతోషం
- ⇨ రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న వ్యంగ్య విమర్శలను ప్రజలు క్షమించరని, అర్థరహిత విమర్శలకు కూడా హద్ద%శీ%టూ ఉండాలని రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట అంక్షా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న ప్రజా



మిగతా 2 లో..

### సంగారెడ్డి మున్సిపాలిటీ కి సరిపడినంత

# మిషన్ భగీరథ నీరు విడుదల చేయండి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రతీ రోజు 8.5 ఎం.ఎల్.డి నీటిని కేటాయించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించిన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్యారాజంపేట

మిగతా 2 లో..

# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కలెక్టర్

- ⇨పాపన్నపేట్ మండల కేంద్రంలోని
- ⇨పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.
- ⇨ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన
- ⇨మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి..**

..పాపన్నపేట మండలం పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ

మిగతా 2 లో..

# అందుబాటులో ఉండి::సేవలందించాలి.కలెక్టర్

- ⇨టేక్మాల్ మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్
- ⇨మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

8లో..

# కేసీఆర్ మీ అర్థరహిత విమర్శలను ప్రజలు క్షమించరు



(మొదటి పేజీ తరువాయి..)

రంజక పాలనతో చక్కటి ఫలితాలు రాగా, గుబులు పుట్టిన కేసీఆర్ ఫా%శీ% హౌజ్ వీడినట్లు ఎద్దేవా చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో లక్షకుపైగా ఓట్లు సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులు కెసిఆర్ ను నైతికంగా ఓడించినట్లు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని దరిద్రపు భాషను ప్రవేశపెట్టిన కేసీఆర్ ఇంకా తన పద్ధతి మార్చుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న చారిత్రాత్మక పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో చక్కటి ఫలితాలు రాగా, అదే సూార్తీతో గజ్వేల్ లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. కార్యకర్తల కష్టంతోనే 92 సర్పంచ్ స్థానాలను గెలుచుకోగా, త్వరలోనే గజ్వేల్ సర్పంచులను సీఎం రేవంత్ రెడ్డితో కలిపిస్తానని హామీ ఇచ్చారు. క్రమశిక్షణ కలిగిన గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం కష్టపడగా, సమిష్టి క ృషితో కెసిఆర్ ను ఎదుర్కొంటుండడం హర్షనీయమని అన్నారు. అయితే సిద్దిపేట జిల్లాతో పాటు గజ్వేల్ ప్రాంతానికి కావాల్సిన అభివ ృద్ధి పనులు, నిధుల మంజూరి అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ద ృష్టికి తేగా, అదనపు ఇండ్లు, సిసి రోడ్లు తదితర అభివ ృద్ధి పనుల మంజూరీకి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ల పాత్ర ఎంతో ఉంటుందని, దీనిని ద ృష్టిలో పెట్టుకొని నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ సేవలందించాలని కోరారు. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి నేత ృత్వంలో మంచి ఫలితాలు వస్తుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను గెలిపించి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కూర్చుండబెట్టే బాధ్యత పార్టీ శ్రేణులు తీసుకోవాలని అన్నారు. కష్టపడే తత్వం కలిగిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలిగి ఉండడం ఆయన అద ృష్టమని వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి అధ్యక్షత వహించగా, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, భూ%శీ% రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, వెంకటేష్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, సుఖేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీ కి సరిపడినంత మిషన్ భగీరథ నీరు విడుదల చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

పంప్ హౌజ్ నుండి వెలుగు ఆఫీస్ పంప్ హౌజ్ కు ఇంటర్ కనెక్టివిటీ లైన్ ను పునరుద్ధరించాలని కలెక్టర్ కు వినతి సంగారెడ్డి మున్సిపాలిటీ కి మిషన్ భగీరథ నీటి సరఫరా విషయం పై కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. జగ్గారెడ్డి, నిర్మల, కూన సంతోష్ సమక్షం లో జరిగిన ఈ సమీక్ష సమావేశం లో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు. గత కొద్ది నెలలుగా సంగారెడ్డి పట్టణ పరిధి లో మిషన్ భగీరథ నీరు పూర్తి స్థాయిలో సరఫరా జరగడం లేదని కూన సంతోష్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సంగారెడ్డి మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నుండి 9 ఎం.ఎల్.డి నీటి సరఫరా అగ్రిమెంట్ ఉండగా గత కొద్ది నెలల నుండి కేవలం 7 ఎం.ఎల్.డి మాత్రమే సరఫరా అవుతుందని కలెక్టర్ కు వివరించారు. దీనితో సంగారెడ్డి న్యూ టౌన్ కు నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. ఈ విషయమై మిషన్ భగీరథ అధికారులు వివరణ ఇస్తూ సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీరు సరఫరా చేసే 9 పంపులలో ప్రస్తుతం ఏడు పంపులు నడుస్తున్నాయని, త్వరలో ఎనిమిదో పంప్ అందుబాటులోకి వస్తుందని అప్పుడు సరఫరా కు ఇబ్బందులు ఉండవని వివరించారు. క్రమం తప్పకుండా సంగారెడ్డి పట్టణానికి 8.5 ఎం.ఎల్.డి నీటి సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఈ నీటి సరఫరా కు అదనంగా రాజంపేట్ పంప్ హౌజ్ నుండి వెలుగు ఆఫీస్ పంప్ హౌజ్ వరకు గతంలో ఉన్న ఇంటర్ కనెక్టివిటీ లైన్ ను పునరుద్ధరించాలని జగ్గారెడ్డి కలెక్టర్ ను కోరారు. తద్వారా మిషన్ భగీరథ కు అదనంగా నీటి సరఫరా జరుగుతుందని, సంగారెడ్డి మున్సిపాలిటీ కి భవిష్యత్తు లో నీటి ఇబ్బందులు ఉండవని వివరించారు. లైన్ పునరుద్ధరణ కు రూ.40 లక్షలు ఖర్చవుతుందని మున్సిపల్ అధికారులు తెలుపగా, వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

# నక్కవాగులో కృత్రిమ ఇసుక ఫిల్టర్ల మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

వాగు సహజ స్వరూపం ధ్వంసమవుతుండగా, భూగర్ేజలాలు తగ్గిపోవడం, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, ఈ అక్రమాలను అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ ఇసుక దందాకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి. ఇప్పటికే పలు సందర్భాల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ క ృత్రిమ ఇసుక ఫిల్టర్లు నిర్వహిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల వైఖరి ప్రశ్నార్థకంగా మారగా, నిరర్యంగా కొనసాగుతున్న అక్రమ ఇసుక మాఫియా కార్యకలాపాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ క ృత్రిమ ఇసుక ఫిల్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాల్సిందే.

# సర్పంచ్ ఉపసర్పంచ్‌ల మధ్య ఆధిపత్య పోరు

కొండాపూర్ మేజర్ న్యూస్

మండలంలో పలుచోట్ల పెత్తన రాజకీయాలు రెవెన్యూ, ఆర్థికంగా బలమైన గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్ల మధ్య కోల్డ్‌వార్ మొదలైందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఉప సర్పంచ్ గా ఎన్నికైన కొందరు, ఆర్థిక బలం ఆధారంగా సర్పంచ్‌లను తమ ఆధీనంలో ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

***"మేమే గెలిపించాం మా మాటే వినాలి" అంటూ అంతర్గత హుకుం?***

ఉపసర్పంచ్‌లుగా ఎన్నికైన కొందరు, వార్డు మెంబర్లను తమవైపు తిప్పుకొని గ్రామ పాలన మొత్తం తమ నియంత్రణలోనే సాగాలనే విధంగా వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏ చిన్న నిర?యం తీసుకోవాలన్నా తమకు చెప్పి చేయాలంటూ అంతర్గతంగా ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సమాచారం. కొన్ని గ్రామాల్లో వార్డు మెంబర్లను సైతం పట్టించుకోని పరిస్థితి నెలకొంది.

***నెల తిరగకముందే మొదలైన రాజకీయ తగాదాలు***

ప్రజాప్రతినిధులుగా ఎన్నికై నెల తిరగకముందే ఇలాంటి సంఘటనలు ఎదురవుతుండటంపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం, మనీ ఖర్చు చేసి గెలిచామని, గెలిచిన తర్వాత తమ మాటే చెల్లాలంటూ కొన్ని సామాజిక వర్గాలకు చెందిన ఆర్థికంగా బలమైన ఉపసర్పంచ్‌లు పెత్తనం చెలాయిస్తున్నారనే ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి.

***అభివ ృద్ధి హామీలకు ఏమైంది?***

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్రామాభివ ృద్ధి పనులపై ద ృష్టి పెట్టకుండా ఎవరికి వారే తమ పెత్తనం నడపాలనే ధోరణి పెరుగుతోందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. చట్టబద్ధంగా, ప్రోటోకాల్ ప్రకారం ఎవరికి అప్పగించిన హక్కులు, బాధ్యతలు వారు నిర్వర్తించినప్పుడే పాలన సజావుగా సాగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

***కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాభివ ృద్ధి***

సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామాభివ ృద్ధి కోసం ముందుకు వచ్చినప్పుడే ప్రజలు వేసిన ఓటుకు విలువ ఉంటుందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. లేకపోతే అంతర్గత రాజకీయాలే గ్రామాల పురోగతికి అడ్డంకిగా మారతాయనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.





# ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

సందరరేగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని సాధారణ ప్రసవాలపై ప్రత్యేక ద ృశ్య సారించాలని లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లాలో ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడినాయని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజ

## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి





**సదాశివపేట మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేశవ్ గురు స్వామి సమక్షంలో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముత్తంగి నర్సింగ్ రావు భజన మండలి భక్తి పాటలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో మునిగిపోయింది. ఈ మహోత్సవంలో అయ్యప్ప స్వాములు, మహిళలు, భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింత సాయినాథ్, మాజీ జడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి ,మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు అపర్ణ శివరాజ్ పాటిల్, పట్నం విజయలక్ష్మి సుభాష్, గురు స్వాములు గోనె శంకర్ సుధాకర్, నాయుడు,చింత గోపాల్, చెన్నయ్య,మాజీ కౌన్సిలర్లు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన పంచాయతీ నుతన పాలకవర్గం సర్పంచ్ గా శ్రావణి నిరంజన్ ప్రమాణ స్వీకారం



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగీతం గ్రామ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా శ్రావణి నిరంజన్ ఉప సర్పంచ్ గా మహేష్ మరియు గ్రామ వార్డు సభ్యులు సోమవారం నాడు అధికారికంగా ప్రమాణ స్వీకారం వేశారు బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన శ్రావణి నిరంజన్ మరియు ఉప సర్పంచు మహేష్ వార్డు సభ్యులకు అభినందించి మండల బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోల ప్రశాంత్ పటేల్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు వారు అనంతరం మాట్లాడుతూ, సింగీతం గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు పలువురు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో గౌస్ మాజీ వైస్ ఎంపీపీ శ్యామ్ అగమయ్య, అనిల్, రామకృష్ణ, దోసపల్లి ప్రభాకర్, మొగులయ్య, మనోజ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నుతన సర్పంచ్ కు అభినందించి సన్మానించిన రాజు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూం**

రేండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా మండలంలోని మాటూర్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మక్సుద్ గారిని బుధవారం నాడు నాయకులు రాయికోడ్ గ్రామ రాజు మరియు ఇసుఫ్ పూర్ గ్రామ శేఖర్ శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ గా మక్సుద్ ఎన్నికైనా సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పథం తో ఉంటారని అభిప్రాయపడ్డారు.

## కాశమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలోని 11వ వార్డులోని ప్రభు మందిరం పక్కన గల కాశమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం ఆదివారం నాడు జరుపబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఆదివారం ఉదయం కళాశాల ఊరేగింపు అమ్మవారికి అభిషేకం మరియు అలంకరణ హారతి కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు మాజీ కౌన్సిలర్ ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమము ఉంటుందన్నారు.సకాలంలో భక్తులందరూ విచ్చేసి అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## జాతీయస్థాయి వాటర్ పోలో కు ఎమ్.ఎ రెహమాన్ ఎంపిక

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్లోకాస్ శ్రీ వాణి హై స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ అదిలాబాద్ లో జరిగిన వాటర్ పోలో ఎంపికలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఆదిలాబాద్ లో నిర్వహించిన 10వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ రాష్ట్ర స్థాయి 2025 ఈతల పోటీలు వాటర్ పోలో ఎంపికలలో ఎంపికైన క్రీడాకారులందరూ ఈనెల 27,28,29 తేదీలలో హైదరాబాద్, గచ్చిబౌలిలోని అక్వేటిక్ కాంప్లెక్స్, బాలయోగి స్టేడియం లో జరగబోయే జాతీయ స్థాయి 36వ సౌత్ జోన్ అక్విటిక్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో పాల్గొంటారని తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రెటరీ జీ. ఉమేష్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి వాటర్ పోలో బాలల విభాగం నుండి అబ్దుర్ రెహమాన్ సిద్దిఖ్, బాలికల విభాగం నుండి ఆలియా ఫాతిమా ఎంపికైనట్టు జిల్లా స్విమ్మింగ్ ఇంచార్జ్, పిడి శేషు కుమార్ తెలిపారు. స్విమ్మర్స్ కు సంగారెడ్డి జిల్లా డివైఎస్ఓ ఖాసిమ్ బేగ్ అభినందనలు తెలియజేశారు.

## నుతన సర్పంచ్ కు ఘన సన్మానం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రేండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఇటికేపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికైన సందర్భంగా తమ్మలి రాజు ను బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంమ్గి గ్రామ తిరుమల శ్రీకాంత్ శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు మొదటి సారి సర్పంచ్ బరిలో నిలిచి సర్పంచ్ గా ఎన్నికైనా రాజు సేవా దృక్పధం తో ఉంటారని అభిప్రాయపడ్డారు.

## వాలీబాల్ కిట్ అందజేత

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మహమ్మదాపూర్ గ్రామ యువకులకు గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్ వారి సొంత డబ్బుతో వాలీబాల్ కిట్ బహుకరించారు చిన్నారులు యువకులు క్రీడారంగంలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు ఈయొక్క కార్యక్రమంలో సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దుర్గన్న, నాగు పాటిల్, మహేష్, సంగు స్వామి, జూనియర్ అసిస్టెంట్ అశోక్, నాగు స్వామి, మెంబర్ సిద్దు, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు



# మరో 9 గిన్నిస్ రికార్డులు లక్ష్యంగా...

## చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న గీతం పూర్వ విద్యార్థిని శివాలి







**పటాన్ చెరు మేజర్ న్యూస్**

మరో తొమ్మిది గిన్నిస్ వర్డల్ రికార్డులతో చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో గీతం పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ ముందుకు సాగుతోంది. తన తల్లి కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి కళా ప్రదర్శనను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈ రికార్డు ప్రయత్నాలలో భాగంగా, ఓరిగామి కుక్కలు (3,500), టోపీలు (1,600), ఎలుగుబంట్లు (2,500), పైన్ ఆకులు (3,900), ఎక్స్ కవేటర్లు (3,500), డాల్ఫిన్లు (2,500), పేపర్ సర్ఫ్ డిజైన్లు (3,100), క్విల్డ్ ఏంజెల్స్ (3,500), క్విల్డ్ బొమ్మలు (2,700) అతి పెద్ద ప్రదర్శనను గీతంలో ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలన్నింటికీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారికి పంపి, పరిశీలన తరువాత వారు అధికారక ఫలితాలను వెల్లడిస్తారు. శివాలి జోహ్రి శ్రీవాస్తవ ఇప్పటికే 21 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ తో పేపర్ ఆర్ట్ ప్రపంచంలో ఒక ప్రసిద్ధ పేరు సాధించి, భారతదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ వరల్డ్ రికార్డులను కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. ఆమె సాధించిన విజయాలలో వేలకొద్దీ చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఓరిగామి జంతువులు, వాహనాలు, పక్షులు, ఆకులు, అలంకాల రూపాల రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు ఉన్నాయి. ఇవి అసాధారణమైన ఖచ్చితత్వం, సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయి. శివాలి గిన్నిస్ రికార్డులతో పాటు 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 15 యూనిక్ వరల్డ్ రికార్డులను సాధించింది. ఇవి ఓరిగామి, క్విల్లింగ్ కళలో ఆమె అసాధారణ ప్రతిభ, పట్టుదలను ఎలుగెత్తి చాటుతున్నాయి. గీతం ఉన్నతాధికారులు- హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, వివిధ విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు శివాలి ఈ కొత్త ప్రపంచ మైలురాళ్లను సాధించాలని అభిలషిస్తున్నారు.

# రింగ్ రోడ్డుపై కారు బోల్తా

## మహిళ మృతి



**కొండాపూర్ మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లెపల్లి గ్రామానికి చెందిన కొత్తగడి శిరీష (32), భర్త కొత్తగడి సుజిత్ కుమార్ భార్య, శనివారం తెల్లవారుజామున 4:20 గంటలకు పెద్దగోల్కొండ రింగ్ రోడ్డుపై కారు బోల్తా పడిన ఘటనలో దుర్మరణం చెందారు. ఆకస్మికంగా జరిగిన ఈ ప్రమాదం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# చర్చిలో క్రిస్మస్ సంబరాలు

**ఏసుప్రభు ప్రేమ సందేశాన్ని నాటకాలుగా ఆవిష్కరించిన చిన్నారులు**

**భక్తుల హృదయాలను తాకిన వాక్యోపదేశాలు**





**కొండాపూర్ మేజర్ న్యూస్**

చేర్ల గోపులారం గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. లోక రక్షకుడు ప్రభువైన ఏసుక్రీస్తు పుట్టిన సందర్భంగా కేకులు కట్ చేసి ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వాక్యోపదేశకులు బైబిల్‌లోని పవిత్ర వాక్యాలను వివరిస్తూ, ఏసుప్రభు మానవాళికి చేసిన త్యాగం, సేవలు, ప్రేమ సందేశాన్ని భక్తులకు వివరించారు. ప్రత్యేక ఆకర్షణగా సండే స్కూల్ టీచర్ అనసూయ ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన నాటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఏసుప్రభు జననం నుంచి శిలువ, సమాధి చేయబడటం, తిరిగి లేచిన ఘట్టాల వరకు నాటక రూపంలో చూపిస్తూ పిల్లలు తమ ప్రతిభను చాటుకున్నారు. వేషధారణతో పాటు హృద్యమైన సంభాషణలు, భావోద్వేగ దృశ్యాలు భక్తులను ఆలోచింపజేశాయి. భక్తి గీతాలాపనతో చర్చి ప్రాంగణం మార్మోగగా, ఏసుప్రభు పుట్టుక చరిత్రను చిన్నారులు వివరిస్తూ నిర్వహించిన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాస్టర్లు, గ్రామ పెద్దలు, సంఘస్తులు, భక్తుల సమక్షంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా ముగిశాయి. ప్రేమ, శాంతి, క్షమ అనే ఏసుప్రభు సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసి కార్యదర్శి రమణ కుమార్



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, నూతనంగా ఏర్పాటు చేసిన డార్మెరీని, డైనింగ్ హాల్‌ను సందర్శించి అక్కడ ఉపయోగిస్తున్న కూరగాయలను పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను కూడా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో అలవర్చుకొని విద్యాబుద్ధులు నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు కల్పించిన అకామిడేషన్ విధానాన్ని పరిశీలించడంతో పాటు డబుల్ డెక్కర్ మంచాల పక్కన ట్రంక్ బాక్స్‌లు పెట్టుకునేందుకు ఏర్పాటు చేసిన టేబుల్స్ సౌకర్యవంతంగా ఉన్నాయని అభినందించారు. అలాగే అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. పిల్లలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతకు ముందు ఇటీవల గురుకుల పాఠశాలలో నిర్వహించిన పీఎం శ్రీ జిల్లా స్థాయి క్రీడా పోటీలు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ చారి, ఎన్. విఠల్, పుష్పలత, లక్ష్మణ్ గౌడ్, వెంకటేశం, రామ్ బ్రహ్మం తదితరులు ఉన్నారు.



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి వేడుకలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆలేటి విషు? ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ హాజరై మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బంగ్లా సరిత, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌కు భూమి పూజ....

- ఎంపి రఘునందన్ రావు స్వంత నిధులు 2.50 లక్షల లక్షల తో ఏర్పాటు..
- బెల్టు షాపుల నిషేధం ప్రతిజ్ఞ...
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు...





**దుబ్బాక మేజర్ న్యూస్...**

బొప్పాపూర్ గ్రామాన్ని ఆరోగ్యవంతమైన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా శుక్రవారం రోజున మరో కీలక అడుగు పడింది. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో 2.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ మాధవనేని భాను ప్రసాద్ ఉప సర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టితో ప్రతి ఒక్కరికీ ఉచితంగా వ్యాయామం చేసే అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అక్రమ మద్యం బెల్ట్ షాపులపై సంపూర? నిషేధం విధించాలనే ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. మద్యం వల్ల కుటుంబాలు మహిళలు యువత ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు చెక్ పెట్టాలనే సంకల్పంతో గ్రామ పాలకవర్గం ఈ నిర?యం తీసుకుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ మాట్లాడుతూ

ఎంపీ రఘునందన్ రావు సహకారంతో బొప్పాపూర్ గ్రామానికి ఓపెన్ జిమ్ రావడం గర్వకారణమన్నారు ఆరోగ్యవంతమైన యువతే బలమైన గ్రామానికి పునాది. అలాగే బెల్ట్ షాపుల నిర్మూలన ద్వారా మా గ్రామాన్ని శాంతియుతంగా సుసంస్కృతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అత్యంత అవసరమని పాలకవర్గం ప్రజలు కలిసి పనిచేస్తేనే బొప్పాపూర్‌ను ఆదర్శ గ్రామంగా మార్చగలమని ఆయన పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో దేశ రాజకీయాల్లో సీపీఐ కీలక పాత్ర

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- చేర్యాలలో ఘనంగా సీపీఐ ఆవిరావ వేడుకలు



**చేర్యాల :**

స్వాతంత్ర్య పోరాటంలో, దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టు ఉద్యమం నిర్వహించిన పాత్ర ఎంతో గర్వించతగినదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పేర్కొన్నారు. సీపీఐ 100వ ఆవిరావే దినోత్సవాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంగడి బజారు వద్ద జెండాను అందె అశోక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలక నిర్బంధ కాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ సమైక్యత, సమగ్రతకు సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నామన్నారు. జాతి, కుల, వర్గ, మత, లింగ వివక్ష నివారణకు సమ సమాజమే ఆవశ్యకమని విశ్వసించి ఆ దిశగా సీపీఐ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో మతోన్మాద శక్తులను తుద ముట్టించడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించే వేదికగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు నిలవబోతున్నాయని చెప్పారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, మండల కోశాధికారి నంగి కనకయ్య, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, ఎగుర్ల ఎల్లయ్య, బూరుగు సత్తయ్యగౌడ్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నంగి సత్తయ్య, మనేపల్లి కిష్టయ్య, పోషబోయిన పరమశేఖర్, పొన్నబోయిన మహేందర్, పొన్నబోయిన శ్రీనివాస్, దండబోయిన వెంకటేష్, మ్యాక యాదయ్య, కడారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ సారి పార్లమెంటు ఎన్నికల బరిలో ఉంటా.


**రామాయంపేట,డ మేజర్ న్యూస్:**

ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో బరిలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ పక్షాన మెదక్ ఎంపీ గా పోటీ చేసి ఓడిన చాగండ్ల నరేంద్రనాథ్ అన్నారు. జిల్లాలో ఇటీవల సర్పంచులుగా గెలిచిన పద్మశాలీల విజయోత్సవ సభ హైదరాబాదులోని మియాపూర్ నరేన్ గార్డెన్స్లో జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రనాథ్ ముఖ్య అతిథిగా చేరుకుని మాట్లాడుతూ ఇదివరకు ఎంపీగా విజయశాంతి పై పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయానన్నారు. వచ్చే ఎన్నికల్లో అడ్డంకులు తట్టుకొని కార్యకర్తల, మెదక్ ప్రజల అండతో గెలిచి తీరుతానన్నారు. జిల్లాలోని పల్లె, పల్లెన తన సేవా కార్యక్రమాలు ఇప్పటికీ ఉన్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైద్యం కిషోర్, నిమ్స్ రమేష్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జయరాం, మధ్యల రమేష్, రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యం లు ఉన్నారు.

## అదుపు తప్పిన బైక్

### హెడ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు

**చేర్యాల:**



చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులకు హాజరవడానికి ద్విచక్ర వాహనం పై వస్తున్న హెడ్ కానిస్టేబులు కు కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. చేర్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పొన్నమల్ల నరేందర్ శుక్రవారం ఉదయం సిద్దిపేట నుంచి చేర్యాల పోలీస్ స్టేషన్ కు బైక్ పై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. స్థానికుల సహాయంతో సమాచారం అందుకున్న చేర్యాల పోలీసులు 108 వాహనంలో చేర్యాల ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వైద్యంల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వ సలహాదారుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**దుబ్బాక మేజర్ న్యూస్...**



ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో టి పి సి సి నాయకులు మద్దుల గాల్ రెడ్డి టీపీసీసీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి కొండల్ రెడ్డి ఏ ఎం సి చైర్మన్ సంయుక్త శ్రీధర్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎలురి కమలాకర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీ రెడ్డి బేగంపేట సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్ నగరం ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్ మాజీ ఎం పి టి సి పాతూరి శ్రీనివాసగౌడ్ మండల నర్సింలు మాజీ సర్పంచులు పేర్క మధు పోతారం ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరంధ రవీందర్ రెడ్డి శరత్ రెడ్డి గడ్డం యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి...

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

కుకునూరుపల్లి మండల కేంద్రానికి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మరియు 100 ఇందిరమ్మ ఇండ్లు జూనియర్ కాలేజ్ నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ అదివారం మాజీ ఎంపీటీసి ఇండ్ల కనకయ్య ఆధ్వర్యంలో మంత్రి గడ్డం వివేక్ మంత్రి, పొన్నం ప్రభాకర్ ను కలిసి కోరారు. ఈసందర్భంగా మంత్రులు సానుకులంగ స్పందిచారు అని వారు తెలిపారు. ముద్దాపూర్ సర్పంచ్ తూ శ్రీకాంత్, కొనాయిపల్లి సర్పంచ్ పిట్ల మంజుల రాములు కుకునూరుపల్లి ఉప సర్పంచ్ దొంతి సత్తయ్యకు మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి ఉమ్మడి కొండపాక మార్కెట్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, వార్డ్ మెంబర్లు, తదితరులు ఉన్నారు.



# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కైవసమే బిజెపి ఎజెండా!



**పట్టణ ప్రజలు బిజెపి నే ఆదరిస్తారు-**

గజ్వేల్ పట్టణ అభివృద్ధి లక్ష్యం భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందిగజ్వేల్, మేజర్ న్యూస్ :గజ్వేల్ పట్టణం స్థానిక ప్రజ్ఞా గార్డెన్లో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ ఆదేశాల మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో బిజెపి గజ్వేల్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాం రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికై, గజ్వేల్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందన్నారు. త్వరలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు అదేవిధంగా బిజెపి రాష్ట్ర నేతల పర్యటన ఉంటుందన్నారు. ప్రతి వార్డులో బిజెపి జెండా ఎగరవేస్తూ వార్డులలో ప్రజలను కలుస్తూ ప్రతి వార్డులో బిజెపి జండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా ఆర్అండ్ఆర్ కాలనీ లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కారానికై కృషి చేస్తూ బిజెపి బలోపేతానికి ఆర్అండ్ఆర్ కాలనీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో పెండింగ్ పనులను పూర్తిచేయడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైంది. కాంగ్రెస్ పార్టీ కేవలం గ్రూప్ కుమ్మలాటలతోనే కాలం గడుపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, ఉప్పల మధు, కమ్మరి శ్రీను, నత్తి శివకుమార్, చెప్యాల వెంకటరెడ్డి, నాగు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు నాయిని సందీప్ కుమార్, మాడుగురి నరసింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో రామకోటి రామరాజు చేత ప్రత్యేక పూజలు

**గజ్వేల్, మేజర్ న్యూస్**

**ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రికలను రామకోటి రామరాజు ఆవిష్కరించి దేవాలయంకు అందజేత**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలకు గాను శుక్రవారం నాడు హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం వారు రామకోటి రామరాజు దంపతులచే ప్రత్యేక పూజలు జరిపి ఘనంగా సన్మానించారు. అనంతరం దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రికలను రామకోటి రామరాజు ఆవిష్కరించి దేవాలయంకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుని సేవ చేయడం అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజు ఈరోజు మాకు భద్రాచలం దేవస్థానం వారి ముక్కోటి ఏకాదశి కరపత్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. నిరంతరం రామనామ స్మరణ చేయడం, లక్షల మంది భక్తులచే చేయించడం అన్నది పూర్వజన్మ సుకృత ఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో లావణ్య, ట్రస్ట్ బోర్డు చైర్మన్, ట్రస్ట్ ప్రతినిధుకు పాల్గొన్నారు.

# కష్ట జీవుల రెక్కలు విరుస్తున్న విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలి

## - దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రజల ఉపాధిని దెబ్బతీసి పొట్ట కొట్టే వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని చిప్పల యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాటి యూపీ ప్రభుత్వం ప్రజలకు ఉపాధి కల్పించాలని మంచి ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశ ప్రజలకు ఉపాధి లభించడంతో పాటు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి వివిజి రాంజీ బిల్లు పార్లమెంట్లో పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పన్నులను ఎగవేస్తూ జిఎస్టి రూపంలో పెద్ద మొత్తంలో కేంద్ర ప్రభుత్వం లాగేసుకుంటు పార్లమెంట్లో చర్చించకుండా స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయకుండా ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ నూతన బిల్లులో గ్రామీణ ఉపాధి హామీ పని డబ్బులు గతంలో 90 శాతం కేంద్రం భరిస్తే ఇప్పుడు 60 శాతం కుదించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై 10 శాతం నుండి 40 శాతం విదిస్తూ అన్నారు. దేశానికి స్వతంత్రం కోసం పోరాడిన గాంధీ పేరును తొలగించడం విచారకరం అని తెలిపారు. ప్రజల హక్కులను దేశంలో లౌకిక, ప్రజాస్వామ్యన్ని కాలరాస్తు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు కుంటుపడ్డాయని 200 రోజులు పని కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని ఈ నూతన బిల్లుకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం పరచి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొన్నాల కుమార్, మాల మహానాడు యూవజన నాయకులు నిరుడి స్వామీ, బీసీ సంగం గజ్వేల్ నాయకులు బాకీ స్వామీ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవానికి స్వాగతం పలికిన ఎన్ సీ రాజమౌళి

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం నుండి పురవీధుల మీదుగా అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్ప రథోత్సవానికి ఘన స్వాగతం పలికిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములకు భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ... హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కరుణ కటాక్షలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవం వైభవంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, అయ్యప్ప దేవాలయం కమిటి అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి రవీందర్ స్వామి, కోశాధికారి నారాయణ రెడ్డి,కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, గంగిశెట్టి ఉమేష్, ఆంజనేయులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునికి శుభాకాంక్షలు



గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిగజ్వేల్, మేజర్ న్యూస్ :వర్గల్ మండలం గౌరారం గ్రామ సర్పంచ్ కనకరాజు ను సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొంపల్లిలోని వంటేరు ప్రతాప్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వర్గల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కనకరాజు ను పాలకవర్గాన్ని అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలోవర్గల్ మండలం వైస్ ఎంపీపీల మాజీ ప్రెసిడెంట్ కడపల బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ మధుసూదహన్ రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కొండల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్లు అశోక్, అశోక్, రజిత, బాలమని, కరుణాకర్ గౌడ్, యాదగిరి, శేఖర్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రంగౌడ్, అశోక్, పర్వతాలు, మైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు గౌడ్ భాస్కర్ గౌడ్, వీరేశం, రామచంద్రం, లక్ష్మారెడ్డి, రామకృష్ణ, కనకయ్య, కనకరాజు, భాస్కర్, వెంకట్ గౌడ్, మనోహర్ గౌడ్, నవీన్ రెడ్డి, నవీన్ గౌడ్, రామ్ రెడ్డి, యశ్వంత్, సాయి, గణేష్, రవీందర్ రెడ్డి, చందు రెడ్డి, నందు రెడ్డి, వంశీ, బున్ని అజయ్, హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, బాలు, బాలకృష్ణారెడ్డి, చైతు గౌడ్, పల్లకిష్టయ్య లక్ష్మణ్ శ్రీను దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు

# నూతన సర్పంచులకు మంత్రులచేత ఘనంగా సన్మానం

## గ్రామాల అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ల విజ్ఞప్తి



**కొండపాక మేజర్ న్యూస్....**

కొండపాక మండలంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి వెంకటస్వామి జిల్లా మంత్రి పున్నం ప్రభాకర్ చేతుల మీదుగా సర్పంచులను ఘనంగా సన్మానించారు శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి పార్టీ అధ్యక్షు తూముకుంట అంశారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేశారు మండలంలోని కాంగ్రెస్ పార్టీసర్పంచులు బూరుగు మానస సురేందర్రావు కొలుపుల గంగాధర్ లక్కిరెడ్డి శశిధర్ రెడ్డి కర్ణాకర్ రెడ్డి వెంకటేశులను మంత్రులు ఘనంగా సన్మానించారు గ్రామాలలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రులు నూతన సర్పంచులకు సూచించారు అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ మమ్మల్ని గెలిపించినందుకు మా గ్రామాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని వారు అన్నారు గ్రామాల అభివృద్ధికి మంత్రుల సహకారం ఎల్లవేళలా అందించాలని గ్రామాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అందుకు మీ కృషి మాకు ఎంతో అవసరమని వారు మంత్రులకు విజ్ఞప్తి చేశారు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక నిధులు అందివ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి కొండపాక మండల అధ్యక్షులు లింగారావు సర్పంచులు ఉపసర్పంచ్ వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సర్వతోముభావృద్దే కాంగ్రెస్ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి మల్లన్న పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మాట తప్పే అలవాటు లేదు, మడమ తిప్పే అలవాటు లేదు, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సుఖసంతోషాల మేరకు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. అడలేక పాత గజ్జలన్నట్లు, కుంటి సాకులు చేబుతున్నారని మండిపడ్డారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ సాగుకు సబ్సిడీ డ్రిప్, ప్రతి ఇంటికి 200 యూనిట్స్ వరకు విద్యుత్ ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణ మాఫీ, రేషన్ కార్డులు ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. మాజి సీఎం కేసీఆర్ రైతులకు వ్యవసాయం ఎలాంటి ఉపయోగం లేకుండా సబ్సిడీ డ్రిప్ లేకుండ చేశారని, కేవలం ఎకరానికి రూ.5 వేలు రైతు బంధు అంటు రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా..? అని ప్రశ్నించారు. రైతులు పొలంలో వరి పంట వేస్తే ... వడ్లు మేము కొనలేం అని అన్నది కేసిఆర్ కాదా..? అని ఒక్క సారి బిఆర్ఎస్ నాయకులు గతం గుర్తు చేసుకోవాలని సూచించారు. ఏమైన సమస్య చెప్పుకోవాలంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ధర్నా చౌక్ ఎత్తేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా..? అని ప్రశ్నించారు. ఎక్కడ పడితే అక్కడ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, చరిత్రను తెలుకొని మాట్లాలని పేర్కొన్నారు. కేసిఆర్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన ఘనత కూడ బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని, ఎన్నికల సమయంలో జిమ్మికులు చేసి మాట్లాడడం, ప్రజలను మోసం చేయడం, మాయ మాటలు చెప్పడం కేసిఆర్ కు బిఆర్ఎస్ నాయకులు అలవాటేనని తెలిపారు. ఏదిఏమైనా కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ఉన్నారని, ప్రజలు అంత గమణిస్తున్నారని, చరిత్రను ఎవ్వరు తుడుప లేరని, త్వరలోనే ప్రజలు కొత్త చరిత్రను తీరగ రాస్తారని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని కేసిఆర్ చేతికి అప్పాజెపితే అప్పుల తెలంగాణ చేశారని గుర్తు చేశారు.

# రాయికోడ్ మండలంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పర్యటన

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శుక్రవారం నాడు రాయికోడ్ మండలంలో పర్యటించారు, ముందుగా ఇటీవల ఔరంగనగర్ తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు తరువాత నాగన్ పల్లి లో సర్పంచ్ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహించిన విందులో పాల్గొన్నారు తదుపరి కుస్నూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్ తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఇటికేపల్లి సర్పంచ్ తమ్ములి రాజు ముదిరాజ్ ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మండల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లను,ఉప సర్పంచ్ లను,వార్డ్ మెంబర్ లను మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సన్మానించి అభినందించారు.

# రానున్నది...బిఆర్ఎస్సే..!

## పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలుపొందారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన 52 మందిని గెలిపించారని, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. కారు గుర్తు లేకుండానే విజయం సాధించామని, కారు గుర్తు ఉంటే అఖండ విజయం బిఆర్ఎస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరిగే ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీదే విజయం ఖాయమని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు హరిష్ రావు సహాయ సహకారాలతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, త్వరలో తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎవ్వరు ఆదైర్యపడోద్దని సూచించారు.

# హక్కుల కోసం పోరాడే పార్టీ సీపీఐ...

**.బెజ్జంకి,మేజర్ న్యూస్:**



కుల వివక్ష నిర్మూలన,అణగారిన వర్గాల హక్కుల సాధనకై,ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)అని జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ పార్టీ 100వ ఆవిర్భావ వేడుకలు మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వృద్ధుడు మృతి

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల ఆలయ పరిసర ప్రాంతాల్లో ఓ గుర్తు తెలియని యాచక (73) సంవత్సరాల వృద్ధుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా యాచకుడి గా ఓ వృద్ధుడు సంచారం చేస్తూ ఆలయ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూన్న యాచకుడుచలి తీవ్రత ను తట్టుకోక. శుక్రవారం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో సమాచారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా వృద్ధుడు మృతి చెందినట్లు గుర్తించి. ఆచూకీ కోసం పరిశీలించగా ఎలాంటి ఆచూకీ లభ్యం కాకపోవడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతుడి శరీరంపై నీలం రంగు చొక్క ధరించి తెల్లని గడ్డం కలిగి ఉన్నాడని. మృతుడి నీ గుర్తించిన సంబంధికులు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ 8712657920, మెదక్ రూరల్ సీఐ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు పార్టీల అతీతంగా కాలుష్య సమస్యపై పోరాడాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జేఎన్ఎస్ కాలనీ, సాయి కాలనీ, జిఎంఆర్ కాలనీ వాసులతో ఎంపీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎంపీకి విన్నవించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో ఎంపీ గంటసేపు చర్చించి త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న కాలుష్య సమస్యపై పార్టీల అతీతంగా చేస్తున్న పోరాటానికి తన సంపూర్ణ సహకార అందిస్తానన్నారు. అవసరమైతే పిసిబి అధికారులతో మాట్లాడతానన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. కాజీపల్లి గ్రామంలోని చెరువులో కుంటలు, కాలువలు కాలుష్యానికి గురవుతున్నాయని దీంతో గండి చెరువు అలుగు తదితర సమస్యలను పరిష్కరించేలా చూడాలని ఎంపీని గ్రామస్తులు కోరారు. సమస్యల పరిష్కారానికి అన్ని విధాల కృషి చేస్తానని ఎంపీ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిఐ ఎం.రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, గ్రామస్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పూర్ణావతితో ఆయుధ చండీయాగం లో ముఖ్య అతిథిగా మాజీ హర్యానా గవర్నర్ మాజీ కేంద్ర మంత్రివర్యులు బండారు దత్తాత్రేయ




**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ లో లలితా పరమేశ్వరి దేవి ఆలయంలో చండీయాగంలో మాజీ హర్యానా గవర్నర్ మాజీ కేంద్ర మంత్రి బండ దత్తాత్రేయ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాగం అంటే ఒక రోజుతో అయిపోదు , జీవితాంతం యాగం చేయాలని పేర్కొన్నారు, ఇండ్లు దేవాలయం, బడి, బాగుంటే దేశం బాగుంటుందని అని తెలిపారు, హిందువులు ప్రతి ఒక్కరూ దేవాలయాలకు వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని తెలిపారు, దేవీ ఉపాసకులు శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు, శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయం వెంకటాపురం నిర్మాత బ్రహ్మ శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగంలో ఐదో రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం,అరుణ పారాయణ,అమ్మవారి మహాపూజ ఆవాహిత స్థాపిత దేవతా పూజలు, శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, చండీ హవనాలు, మూల మంత్ర హవనం, అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అవబృథ స్నానం,మహదాశీర్వచనం,ఋత్విక్సన్మానం నిర్వహించారు. శ్రీ లలితా సేవా సమితి-తూప్రాన్ వారు బ్రహ్మశ్రీ ఆకెళ్ళ జయకృష్ణ శర్మ సిద్ధాన్తి గారికి సిద్ధాన్త రత్నాకర బిరుదు ప్రధానం చేశారు. తర్వాత రవీంద్ర శర్మ గారి శిష్యులు ఆయనకు పల్లకీ సేవ,పుష్పాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ మాసపత్రిక పూర్వ సంపాదకులు బ్రహ్మ శ్రీ అష్టకాల రామ్మోహన్ శర్మగారు రవీంద్ర శర్మ గారికి "ఆర్షధర్మ ప్రభాసక" బిరుదు ప్రధానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సూర్య ప్రకాష్ రావు గారిచే నీరాజన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నైమిశారణ్యం క్షేత్రం ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ భాస్కర శాస్త్రి గారు,గాణగా పురం క్షేత్రం ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ ప్రసన్న భట్ గారు పాల్గొని తీర్థ ప్రసాదాలు, ఆశీస్సులు అందించారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గారు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారు,మాజీ ఫారెస్ట్ కార్పోరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి గారు స్థానిక నాయకులు, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ , రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, ఎస్సై ఐ శివానందం, తదితరులు పాల్గొన్నారు,

# అందుబాటులో ఉండి::సేవలందించాలి.కలెక్టర్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**



వైద్యులు అందుబాటులో ఉండి.. సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. టేక్మాల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ, , ఫార్మసీ, ల్యాబ్, టాయిలెట్స్, పరిశీలించి, వైద్యులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? . అని అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూజిల్లా ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నదని వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో హరీష్ రావును ఓడిస్తా..

**సిద్దిపేట బరిలో నేనే పోటీ చేస్తా..**

**గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులివ్వక..కాంగ్రెస్ ప్రభుత్వంపై భారం మోపిందిల**

**.బి.ఆర్.ఎస్.సర్పంచ్ సన్మాన సభలో..మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.**

**కాంగ్రెస్ లో చేరిన ఇరువురు సర్పంచులు.**





**రామాయంపేట మేజర్ న్యూస్:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి మాజీ మంత్రి హరీష్ రావును ఓడిస్తానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కాంగ్రెస్ పక్షాన సరైన అభ్యర్థి దొరక్కపోతే స్వయంగా తానే బరిలో ఉంటానని ప్రకటించారు. మండల కేంద్రమైన నిజాంపేట లోని ఓ ఫంక్షన్ హాల్లో శుక్రవారం కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచుల సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. ఇటీవల హరీష్ రావు వచ్చేసారి తానే సీఎం అన్నట్లు మాట్లాడటం మానుకోవాలన్నారు. తెలంగాణను రెండు సార్లు పాలించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక ఆ భారం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపారన్నారు. నిజాంపేట పేరుకే కొత్త మండలం. ఇక్కడ ఒక ప్రభుత్వ కార్యాలయానికి సొంత భవనం లేదు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి ఇదే తార్కానంగా చూపవచ్చు అన్నారు. కానీ తమ ప్రభుత్వం కొత్త భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తామని ప్రకటించారు. మైనంపల్లి వెంట డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,టి. పి.సి.సి కార్యదర్శి సుప్రభాతారావు, అమరసేనారెడ్డి, రమేష్ రెడ్డి, ఎంఎల్ఏ పర్సనల్ సెక్రటరీ రాజకిషన్, సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి, లింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,, మారుతి కొమ్మట సత్యనారాయణ పంజా మహేందర్, నసీరుద్దీన్ లు ఉన్నారు.

# ఈ సారి పార్లమెంటు ఎన్నికల బరిలో ఉంటా.

**రామాయంపేట,డ మేజర్ న్యూస్:**



ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో బరిలో ఉంటానని కాంగ్రెస్ పార్టీ పక్షాన మెదక్ ఎంపీ గా పోటీ చేసి ఓడిన చాగండ్ల నరేంద్రనాథ్ అన్నారు. జిల్లాలో ఇటీవల సర్పంచులుగా గెలిచిన పద్మశాలీల విజయోత్సవ సభ హైదరాబాదులోని మియాపూర్ నరేన్ గార్డెన్స్లో జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రనాథ్ ముఖ్య అతిథిగా చేరుకుని మాట్లాడుతూ ఇదివరకు ఎంపీగా విజయశాంతి పై పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయానన్నారు. వచ్చే ఎన్నికల్లో అడ్డంకులు తట్టుకొని కార్యకర్తల, మెదక్ ప్రజల అండతో గెలిచి తీరుతానన్నారు. జిల్లాలోని పల్లె, పల్లెన తన సేవా కార్యక్రమాలు ఇప్పటికీ ఉన్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైద్యం కిషోర్,నిమ్స్ రమేష్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జయరాం, మద్యల రమేష్, రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యం లు ఉన్నారు.